ప్రచురణార్థము

వరంగల్ అర్బన్, 2019 జనవరి 23 (బుధవారం) :

దేవాదుల (జె.చొక్కారావు) ఎత్తిపోతల పథకం మూడవ దశ మూడవ ప్యాకేజ్ క్రింద రూ. 1494 కోట్ల 49 లక్షల అంచనాతో చేపట్టిన పనులను ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శి స్మితా సబర్వాల్ తనిఖీ చేశారు.వరంగల్ అర్బన్ జిల్లా హసన్‌పర్తి మండలం దేవునిపల్లి గ్రామం వద్ద నిర్మిస్తున్న గ్రీన్‌ఫీల్డ్ సర్జ్‌పుల్ పంప్‌హౌస్ పనులను పరిశీలించారు. ప్రభుతం నిర్ధేశించిన విధంగా 2020 జూన్ నాటికి అన్ని పనులను పూర్తి చేయాలని మెగా ఇంజనీరింగ్ నిర్మాణ సంస్థ ప్రతినిధులను ఆదేశించారు. పనులను రెగ్యులర్‌గా మానిటరింగ్ చేయాలని నీటిపారుదల శాఖ అధికారులకు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మూడవ దశ ప్రగతిపై ఏర్పాటు చేసిన డిజైన్ ప్రదర్శనను చూసి మైల్‌స్టోన్ల వారీగా పనులను వేగంగా పూర్తి చేసేందుకు యంత్రాలను, కార్మికులను, నిపుణలను అదనంగా వినియోగించాలని తెలిపారు. ఈ ప్రాజెక్టులో భాగంగా ఆసియాలోనే అతి పెద్దదైన 49.06 కిలోమీటర్ల పొడవైన టన్నెల్‌ను రామప్ప నుండి ధర్మసాగర్ రిజర్వాయర్ వరకు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ టన్నెల్‌లో ఒక్కొక్కటి మూడు మీటర్ల డయామీటర్ వెడల్పు కలిగిన మూడు వరసల పైప్‌లైన్లను ఏర్పాటు చేస్తున్నారు. రామప్ప చెరువు నుండి ధర్మసాగర్ చెరువుకు రోజుకు 1750 క్యూసెక్కుల నీటిని పంపింగ్ చేసేందుకు ఒక్కొక్కటి 31 మెగావాట్ సామర్థ్యం కలిగిన మోటార్లను ఏర్పాటు చేస్తున్నారు. ఈ టన్నెల్ పనులలో 42 కిలోమీటర్లు పూర్తి అయినాయని, మిగిలిన 7 కిలోమీటర్ల పనులను పూర్తి చేసేందుకు జియోలాజికల్ నిపుణలతో త్రిడి ఎనాలసిస్ చేస్తున్నట్లు నిర్మాణ సంస్థ ప్రతినిధులు వివరించారు. వాటి ఫలితాలను బట్టి నిర్ధేశిత కాలంలోపే పనులను పూర్తి చేస్తామని తెలిపారు. 4 కిలోమీటర్ల అప్రోచ్ చానల్ పనులు దాదాపు పూర్తయినవి.

ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జె. పాటిల్, ముఖ్యమంత్రి ఓ.ఎస్.డి. శ్రీధర్‌రావు దేశ్‌పాండే, రిటైర్డ్ ఇంజనీర్ల ఫోరం చైర్మన్ శ్యాంప్రసాద్ రెడ్డి, ఎత్తిపోతల పథకాల ప్రభుత్వ సలహాదారు పెంటారెడ్డి, నీటిపారుదల శాఖ ఇ.ఎన్.సి.-సి.మురళీధర్, దేవాదుల ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ బంగారయ్య, సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎ.సుధాకర్ రెడ్డి, ఆర్డిఓ వెంకారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

================================================================

ఉప సంచాలకులు, సమాచార పౌర సంబంధాల శాఖ, వరంగల్ అర్బన్‌చే జారీచేయనైనది.

================================================================